

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 26, ఆగస్టు 2023 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఖమ్మంలో తుమ్మల తుఫాన్

- సునామీలా తరలివచ్చిన కార్యకర్తలు..
- టోల్ ప్లాజా వద్ద గ్రాండ్ వెల్ కం
- టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్‌పై మండిపడుతున్న కార్యకర్తలు
- ఎన్నికల్లో బరాబర్ నిలబడతా..
- భావోద్వేగం.. ఆవేదనా స్వరంతో ప్రసంగం..
- సీతారామ జలాలతో మీ కాళ్లు కడిగిన తరువాతే రాజకీయాలకు స్వస్తి అంటూ వ్యాఖ్యలు
- తల వంచను.. మీకు తలవంపులు రానివ్వనన్న అభివృద్ధి కాముకుడు
- పరాన్నభక్తులు రాజకీయంగా వెన్నుపోటు పొడిచారని పరోక్షంగా విసుర్లు
- ఎవర్నీ నిందించను.. ఎన్నికల్లోనే తేల్చుకుంటానని తుమ్మల శపథం

వనం నాగయ్య, కెరటం న్యూస్

తలవంపులు తెచ్చే పనులు ఏనాడూ చేయలేదు.. చెయ్యను కూడా..నా వల్ల ఏ ఒక్కరికి తలవంచే పరిస్థితి వచ్చినా నా తల నరుక్కుంటా.. నా కర్తవ్యం, ధర్మం మీ కోసమే.. బరా బర్ ఎన్నికల్లో నిలబడతా, ఎవర్నీ నిందించను.. ఎన్నికల్లోనే తేల్చుకుంటా. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పూర్తయిన తరువాత, గోదావరి జలాలతో జిల్లా రైతుల పాదాలు కడిగిన తరువాతనే రాజకీయాలనుండి తప్పుకుంటా.. అని మాజీ మంత్రి తుమ్మల మిగతా 2లో..



# సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థిగా మరోసారి పువ్వాడ అజయ్ కుమార్‌ని ప్రకటించిన సందర్భంగా ప్రగతిభవన్లో సీఎం కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.








# ఖమ్మం అసెంబ్లీకి జావీద్ దరఖాస్తు

## నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

**తెలంగాణ రాష్ట్ర** కాంగ్రెస్ అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఖమ్మం అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేసుకునేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి కాలువడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మిగతా 2లో..



# ఖమ్మంలో తుమ్మల తుపాన్







(మొదటిపేజీ తరువాయి..)

నాగేశ్వరరావు భావోద్వేగంతో అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ ప్రకటించిన శాసనసభ అభ్యర్థుల జాబితాలో మాజీ మంత్రి తుమ్మల పేరు లేకపోవడంతో తీవ్రంగా మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారిగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా సరిహద్దున నాయకన్ గూడెం వద్ద వేలాది వాహనాలతో తుమ్మల అనుచరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా ఖమ్మంలోని తుమ్మల నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో తుమ్మల పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తల వంచేది లేదన్నారు. ఎవరినీ తప్పు పట్టను, ఎవర్నీ నిందించను.. ఫలితాలతోనే చూపిస్తా అని తుమ్మల ఘాటుగా చెప్పారు. కొంత మంది పరాన్న భక్తులు రాజకీయంగా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఉభ య జిల్లాలో నా వల్ల ఏ ఒక్కరూ తలవంచుకునే పనిచెయ్యలేదు, చెయ్యబోను.. ఒక వేళ తలవంచుకునే పరిస్థితి వస్తే నా శిరస్సు తెంపుకుంటానని ఉద్వేగంగా ప్రసంగించారు. నన్ను ఎన్నికల నుండి తప్పించామని కొంతమంది శునకానందం పొందుతున్నారు.. మీరు ఉన్నంత వరకూ నన్నెవరూ ఏమీ చేయలేరని అన్నారు.

### ఖమ్మం సరిహద్దున తుమ్మల తుపాన్..

బీఆర్ఎస్ టికెట్ ఆశించినా అది దక్కక పోవడంతో తీవ్ర మనస్తాపంతో రగిలిపోతున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలిసారిగా ఖమ్మం వచ్చిన సందర్భంగా వేలాది వాహనాలతో భారీ సంఖ్యలో కార్యకర్తలు, తుమ్మల అభిమానులు, నాయకులు తుమ్మలకు ఖమ్మం సరిహద్దున ఘనస్వాగతం పలికారు. గతంలో ఎన్నడూ లేనంతగా వాహనాలతో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులను చూసి తుమ్మల భావోద్వేగానికి లోనయ్యారు. ఏనాడూ అంత విచారంగా కనిపించని ఆయన శుక్రవారం తన అభిమానుల కోలాహలం, ఆవేదన చూసి కొంత ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం వేలాది వాహనాలతో తుమ్మల ఓపెన్ టాప్ కారులో నిలుచుని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. జై జై తుమ్మల, జైయహో తుమ్మలతో మార్మోగిన ఖమ్మం సరిహద్దు ప్రాంతం నుండి ఖమ్మంలోని గొల్ల గూడెం ఏరియాలోని తుమ్మల నివాసం వరకూ అదే హోరు కొనసాగింది. 1000 కి పైగా కార్లతో భారీ ర్యాలీ నిర్వహించగా, టోల్ ప్లాజా రోడ్ అభిమానుల సందడితో కిక్కిరిసిపోయింది. తమ అభిమాననేతకు ఆత్మీయ స్వాగతం పలికిన వేలాది మంది ప్రజలు, మీవెంట మేమున్నామని తుమ్మలకు భరోసా ఇచ్చారు. తనకు స్వాగతం పలికేందుకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

### అడుగడుగునా జన ప్రభంజనం..

ఓపెన్ టాప్ వాహనంలో నాయకన్ గూడెం పాలేరు , కూసుమంచి, జీళ్లచెరువు , తల్లంపాడు, పొన్నేకల్ ,మద్దులపల్లి , తెల్దారుపల్లి క్రాస్ రోడ్ , వరంగల్ క్రాస్ రోడ్ , మీదగా భారీ జనసందోహం ఖమ్మంకు చేరుకుంది. భారీ ర్యాలీగా ఖమ్మం జిల్లాకు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. హైద్రాబాద్ లోని తన నివాసం నుంచి భారీవాహనాలతో బయలుదేరిన తుమ్మల మార్గమధ్యలో వెలిమినేడు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ నుంచి బయలుదేరి ఖమ్మం సరిహద్దుల్లోని నాయకునిగూడెం టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నారు. వేలాదిగా తనకోసం వచ్చిన ప్రజలను చూసి తుమ్మల భావోద్యేనికి గురైయ్యారు. ప్రజలు తనపై చూపుతున్న అభిమానానికి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయన్ను చూడగానే అభిమాలు జై తుమ్మల నినాదాలతో హోరెత్తించారు. తమ అభిమాన నాయకునిపై పూలజల్లు కురిపించారు.

### గులాబీ జెండా స్థానంలో కాంగ్రెస్ జెండా..

ఖమ్మం జిల్లా సరిహద్దున ఇప్పటికి ఎన్నోసార్లు ఎందరో నాయకులకు స్వాగతం పలికిన సందర్భాలున్నా శుక్రవారం మాజీ మంత్రి తుమ్మలకు కార్యకర్తలు స్వాగతం పలికిన తీరు అపూర్వమనే చెప్పాలి. కాగా వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు ఒక్కరు కూడా బీఆర్ఎస్ జెండా తీసుకురాలేదు. కానీ కాంగ్రెస్ జెండా మాత్రం రెపరెపలాడిరది. తుమ్మల ఫొటో ఉన్న జెండాతో పాటు కాంగ్రెస్ జెండాను పట్టుకున్న కార్యకర్త ఒకరు మీడియాను ఆకర్షించారు. దాదాపు తుమ్మల కాంగ్రెస్‌వైపే అడుగులు వేస్తారన్న సంకేతాలు ఇచ్చారు.

### రాష్ట్రంలో చర్చకు తెరలేపిన తుమ్మల పర్యటన..

జనసునామీని తలపించేలా సాగిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రాండ్ ఎంట్రీ యావత్ తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చకు దారి తీసింది. అన్ని ప్రధాన మీడియా స్రవంతిలోనూ తుమ్మల పర్యటనపై ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందించాయి. పలు చానెళ్లు తుమ్మల ర్యాలీ, ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశాయి. గతంలో తుమ్మలకు ఉన్న క్రేజ్ మళ్లీ శుక్రవారం కొట్టొచ్చినట్టు కనిపించింది.

# ఖమ్మం అసెంబ్లీకి జావీద్ దరఖాస్తు







(మొదటిపేజీ తరువాయి..)

మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పై ప్రజలు విసుగు చెందారని తెలంగాణ ప్రజానీకం రాష్ట్రంలో మార్పు కోరుకుంటుందని స్పష్టం చేశారు. యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో మల్లికార్జున్ కార్గే సారథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టిఆర్ఎస్ నేతలు ఇండ్లకే పరిమితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జ్యోష్యం చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30% పథకాలు కమిషన్ దార్లకే అని విమర్శించారు. ఏ ఒక్క వర్గాన్ని కూడా కేసీఆర్ బాగు చేయలేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అదోగతి పట్టించాడని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని కచ్చితంగా తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు.

# మదన్‌లాల్ భారీ ర్యాలీ..



- జనసంద్రంగా మారిన తనికెళ్ల-వైరా రహదారి
- అడుగడుగునా మదన్‌లాల్‌కు ఘన స్వాగతం..
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మదన్‌లాల్
- వైరాలో భూతల్లిని ముద్దాడిన మదన్ లాల్
- ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా చూసుకుంటా..
- 24గంటలు ఎప్పుడైనా నాకు ఫోన్ చేయవచ్చు
- రాములు నాయక్ మాబావ
- బీఆర్ఎస్ పార్టీని మేము కలిసి ముందుకు తీసుకెళ్తాం
- మూడోసారి కేసీఆర్ సీఎం కావాలి
- చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటే మన్నించండి
- వైరాలో బాణోత్ మదన్‌లాల్



వనం నాగయ్య, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థిగా ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన తర్వాత శుక్రవారం తొలిసారి వైరాకి వచ్చిన భానోత్ మదన్‌లాల్‌కు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. తనికెళ్ల సమీపంలోని విజయ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుండి వైరా వరకు ర్యాలీ కొనసా గింది. పెద్ద ఎత్తున బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు మదన్ లాల్ కు స్వాగతం పలికారు. తనికెళ్ల నుంచి వైరా వరకు రహదారి జనసంద్రంగా మారిపో యింది. ఈ సందర్భంగా మదన్ లాల్ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ర్యాలీ కొనసాగింది. అడుగడుగునా మదన్ లాల్‌కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ పుల వరం కురిపించి హారతులు పట్టారు . వైరా చేరుకున్న మదన్ లాల్ స్థానిక పాత సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు .అక్కడ ను రింగ్ రోడ్ కు చేరుకున్న మదన్ లాల్ వాహనాన్ని దిగి కిందకి వెళ్లి నేలను ముద్దాడి వైరాగడ్డ రుణం తీర్చుకుంటానని అన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆగకుండా ముందుకు పోవాలంటే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి అన్నారు .ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను ఆశీర్వదించి వైరా బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే రాముల నాయక్ మా బావ అని మేమిద్దరం బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తు ముందుకు పోతూ ఈ నియోజకవర్గంలో పార్టీని ఎదురులేని శక్తిగా తీసుకొచ్చి ముందు కు పోతామన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ బిఆర్ఎ స్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరి చ్చారని. అదేవిధంగా ఈ నాలుగున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదే శానుసారం పార్టీ అభివృ ద్ధి ధ్యేయంగా తాను ముం దుకు పోయాను అన్నారు. ప్రతి కార్యకర్తను కనుపా పల కాపాడుకుంటానని అండగా ఉంటానని తెలి పారు. మనస్పర్ధలు ఏమన్నా జరిగి ఉంటే పెద్ద మనసుతో మన్నించి అందరం కలిసి ముందుకు పోవాలన్నారు. రానున్న రోజుల్లో వైరా నియోజకవర్గంలో మంత్రి ఎంపీ ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గడపగడపకు తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు పోతానని మదన్ లాల్ అన్నారు అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




# అన్ని మతాలను గౌరవించేది రాష్ట్ర ప్రభుత్వం

- సెక్యులర్ ముఖ్యమంత్రి ఉంటే అభివృద్ధి ఇలానే ఉంటుంది
- సచివాలయంలో ప్రభుత్వం నిర్మించిన మజీద్, చర్చ్ ప్రారంభించిన కేసీఅర్.. పాల్గొన్న మంత్రి పువ్వాడ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రగతి చిహ్నం డా. బీఆర్ అంబే డ్కర్ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో శు క్రవారం వైభవోపేతంగా రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా దేవాల యం, మసీద్, చర్చిలు ప్రారంభించరు. కార్యక్రమంలో కేసీఅర్‌తో పాటు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజ య్ కుమార్ సహచర మంత్రులు, ప్రభుత్వ చీఫ్ సెక్ర టరీ శాంతి కుమారి, పలువురు అధికారులు, సచివాల య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్ రావు పలువురు హాజరైయ్యారు. సచివాలయం ప్రాంగణంలో చర్చ్ నందు పాస్టర్స్ కమిటీ అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలతో ప్రారంభించరు. గుడిలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభించారు. అనం తరం మజీద్‌లో ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ ఆచరించారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను, అన్ని మతాలను గౌరవిసస్తున్నరని, అందుకే సచివాలయంలో గుడి, మజీద్, చర్చి నిర్మించారని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పం తో ఇవాళ అన్ని మతాలకు అన్ని సౌకర్యాలతో గుడి, మజీద్, చర్చి నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. తెలం గాణలో సంక్షేమం, అభివృద్ధి అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న తరుణంలో రాష్ట్రానికి ప్రగతికి చిహ్నం అయిన సచివాలయంలో అన్ని మతాలకు అన్ని సౌక ర్యాలతో నిర్మాణం చేపట్టిన సీఎం కేసీఆర్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. అత్యద్భుతంగా నిర్మించి న మజీద్, ఇంత పెద్దగా చర్చి నిర్మాణం చేపట్టడం చాలా గొప్ప విషయమన్నరు. దేశంలో ఎక్కడ కూడా ఇలా ప్రభుత్వ నిధులతో గుడి, మజీద్, చర్చి నిర్మించ లేదని, సచివాలయంలో అన్ని మతాలకు ఇలా వారి మతాలను గౌరవిస్తూ నిర్మాణం చేపట్టడం చాలా గొప్ప విషయం అన్నారు. సెక్యులర్ ముఖ్యమంత్రి ఉంటే పా లన ఇలానే ఉంటుందని, అన్ని మతాలను గౌరవించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని అన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసిన పుచ్చకాయల వీరభద్రం

ఖమ్మం-కెరటం న్యూస్: ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి త్వం కోసం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, టీపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం హైదరాబాద్‌లో దరఖాస్తు చేశారు.ఆయన 50 వేల దరఖాస్తు ఫీజు చెల్లించి అప్లికేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయన్నారు.కేసీఆర్ ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మడం లేదన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేశానని ఆయన చెప్పారు.. ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.






## సెప్టెంబర్-1 చలో హైదరాబాద్‌ను
# విజయవంతం చేయండి

- కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి
- పీఆర్సీ కమిటీని వేయాలి
- మధ్యంతర భృతి ప్రకటించాలి..
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పీసీ ) రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మంచికంటి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చలో హైదరాబాద్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, దుర్గాభవాని, సైదులు, సోమయ్య, మహబూబ్ అలీ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని -2020ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగుల కొరకు పిఆర్సి కమిటీ వేయాలని, జులై 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీలు చేపట్టాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,పండిట్ , పిఈటీ లకు ప్రమోషన్ కల్పించాలని, డీఎస్సీ 2003 వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింప చేయాలనే తదితర డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాకు జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు, ఎస్.విజయ్, యాదగిరి, ప్రసాదరావు, లతో పాటు నాయకులు బుర్రి.వెంకన్న, షమి, నాగేశ్వరరావు, వల్లంకొండ.రాంబాబు, షేక్.రంజాన్, రాందాస్, ఉద్దండు.షరీఫ్, మహేష్, మల్లయ్య, సురేష్, ఆల్ పెన్షనర్ల నాయకులు కల్యాణం.నాగేశ్వరరావు, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో సీఏఏ ఆధ్వర్యంలో
# మణిపూర్ మారణ కాండ సభ

- జయప్రదం చేయండి: 43వ డివిజన్ కార్పొరేటర్ బి.జి.క్లెమెంట్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 5 గం లకు మణిపూర్ మారణ కాండ , ఉమ్మడి పౌర స్మృతి అనే అంశాలపై %జాూూ% ఆధ్వర్యంలో సభ జరుగుతుందని దినిని విజయవంతం చేయాలని 43వ డివిజన్ కార్పొరేటర్ బి.జి.క్లెమెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సభకు మణిపూర్ మారణ కాండను ప్రత్యక్షంగా చూసి , అక్కడ మహిళలను కలిసి హక్కుల గురించి మాట్లాడినందుకు ఆమెను అరెస్టు చేసి దేశద్రోహం కేసు మోపబడిన జాతీయ మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనీరాజా తో పాటు ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మిరియం దావాలే , ప్రముఖ సామాజికవేత్త అధ్యాపకురాలు కుమారి కిమ్ కోవా ( మణిపూర్ నుండి ) తదితరులు హాజరవుతున్నారు అని తెలిపారు . వీరు అక్కడ జరుగుతున్న మారణ కాండను ప్రత్యక్షంగా చూసి వచ్చారు కావున అక్కడ జరిగే విషయాలను మనకు కళ్ళ కట్టినట్టుగా తెలియజేస్తారని అన్నారు . అదేవిధంగా మణిపూర్ ఘటనకు గల కారణాలను , అక్కడ జరుగుతున్న విధ్వంసం కులపరమైన మతపరమైందా అనే విషయాలపై విశ్లేషణ చేయనున్నారు . భారతదేశంలో మైనారిటీలకు ముఖ్యంగా ముస్లిం క్రిస్టియన్ వర్గాలపై జరుగుతున్న దాడులను విశదీకరిస్తూ విశ్లేషిస్తారు . ఉమ్మడి పౌర శృతి పేరుతో ముస్లిం క్రిస్టియన్ వర్గాలపై జరిగే దాడుల గురించి మనకు వివరిస్తారు . వీరంతా జాతీయస్థాయిలో పేరుందిన నాయకులు . వారు మన ఖమ్మం వస్తున్నారు . కనుక మనమంతా పాల్గొని ఆ సభను జయప్రదం చేయాల్సిన అవసరం ఉంది . కావున మేధావులకు , శ్రామికులు , కార్మికులకు , విద్యార్థులు , యువజనులకు , మైనారిటీలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణ హోమాన్ని ఎదురుకోవాల్సిన ఆవశ్యత అవసరం మనకు ఇప్పుడు ఉందని పిలుపునిచ్చారు . అందుకనే మనమంతా ఐక్యత చాటి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



## త్రివేణి పాఠశాలలో
# వరలక్ష్మీ వ్రత శోభ

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత వేడుకన నిర్వహించారు పాఠశాల ఉపాధ్యాయినులు వరలక్ష్మీ వ్రతమునకు సంబంధించిన ఏర్పాట్లు చేసి పాఠశాల విద్యార్థినులతో కలిసి వ్రతమును ఆచరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని విద్యార్థినులను ఆశీర్వదించారు ప్రతి పండుగ ప్రతి ఉత్సవము త్రివేణి పాఠశాలలో నిర్వహించడం వెనక విద్యార్థినీ విద్యార్థులకు ఆయా పండుగల పట్ల అవగాహన కల్పిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని మాట్లాడుతూ స్త్రీల పండుగలో వరలక్ష్మీ వ్రతం అతి ముఖ్యమైనదని విద్య వినయం వివేకం ధనము ధాన్యము మొదలైన అష్ట లక్ష్మి అనుగ్రహము అందరికీ కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు గారు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోవా ఎమ్మెల్యే ప్రేమేంద్ర విష్ణు శేట్‌ను కలిసిన
# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బృందం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన గోవా ఎమ్మెల్యే ప్రేమేంద్ర విష్ణు శేట్ ను నగరంలోని ఓ హెరీటల్లో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కుమ్మర కులంలో పుట్టి చట్ట సభల్లో ఉన్నత పదవులు అధిరోహించడం పట్ల ట్రస్ట్ సభ్యులు శేట్కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ భాష వేరైనా తమంతా ఒకే కులానికి చెందిన వారమని తెలిపారు. ప్రాంతీయ భేదం లేకుండా తమ కులస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యులందరూ గోవా పర్యటనకు రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం బాధ్యులు కానంగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, మొగిలిచర్ల సైదులు, ఖమ్మంపాటి రమేష్, చాతరాజుపల్లి చంద్రశేఖర్, దరిపల్లి భాస్కర్, వెంకట రమణ, కిరణ్, రాజు తదితరులు ఉన్నారు.





# ఐఐటీ విద్యార్థినికి ఆర్థిక సాయం..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: రఘునాథపాలెంలో నివాసం ఉంటు న్న నిరుపేద కుటుంబానికి చెందిన బుట్టి కిరణ్ - సుజాత దంపతుల కుమార్తె కీర్తిప్రియ కు ఐఐటి చదువు నిమిత్తము ఆర్థిక సహాయాన్ని పల్లా కిరణ్ కుమార్‌లి అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడు తూ విద్యా అన్నది అతి ప్రాముఖ్యమైనదని, దేశ ప్రగతి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందరూ విద్యావంతులైనప్పుడే దేశంలో నిరుపేదలు అనే మాట ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజ సేవకులు చిలకబత్తిని కనకయ్య, గుమ్మడి కనకరాజు పాల్గొన్నారు.

# రండి రండి..

- ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అభ్యర్థులకు సీఎం ఫోన్‌కాల్..?
- జిల్లాలో తుమ్మల ఎఫెక్ట్
- బీఆర్ఎస్ అధిష్టానం అలెర్ట్
- పలువురి సీట్లపై చర్చ జరిగే అవకాశం..?



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

శుక్రవారం ఖమ్మం జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ ర్యాలీ చేపట్టి తన సత్తా ఏంటో చూపిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభావం బీఆర్ఎస్‌లో స్పష్టంగా కనిపిస్తోందన్న చర్చ జరుగుతోంది. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో బహిరంగ సభను నిర్వహించిన తుమ్మల నాగేశ్వరరావు తాను పోటీలో ఉండి తీరుతానని ప్రకటించడంతో బీఆర్ఎస్ పార్టీ అలెర్ట్ అయింది. ఈ నేపథ్యంలో హుటాహుటిన హైదరాబాద్‌కు రావాలని బీఆర్ఎస్ అధిష్టానం నుండి ఫోన్ ద్వారా సమాచారం అందినట్టు తెలుస్తోంది. కాగా ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రకటించిన పది మంది స్థానాలపై సుదీర్ఘమైన చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తుమ్మల ఎఫెక్ట్ ఎలా ఉండబోతుంది..? ఆయనతో పాటు ఇంకెవరైనా పార్టీ మరే అవకాశాలున్నాయా..? ఎంత వరకు ప్రభావం ఉండొచ్చు..? ఏ ఏ నియోజకవర్గాల్లో తుమ్మల, పొంగులేటి, జలగం వెంకటరావు పోటీలో ఉండే అవకాశం ఉందనే అంశాలతో పాటు తుమ్మలకు టికెట్ ఇవ్వకపోవడంతో ఎదురయ్యే పరిస్థితులపై సవివరంగా చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా తమ పేర్లు ప్రకటించిన సీఎం పునరాలోచనలో పడతారేమోనని అభ్యర్థులు కొంత గందరగోళా నికి గురవుతున్నారన్న చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా తుమ్మల ప్రభావం బీఆర్ఎస్‌ను ఆలోచనలో పడేసిందని చెప్పవచ్చు. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## దివ్యాంగులకు దేవుడు కేసీఆర్

### పెనుబల్లి మండలంలో 1002 దివ్యాంగులకు రూ.4016 ఆసరా పెన్షన్ ప్రొసిడింగ్ కాఫిలను అందజేసిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్లు పెనుబల్లి మండల కేంద్రం సప్తగిరి ఫంక్షన్ హాల్ యందు ప్రభుత్వ అధికారులు మరియు బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమ రంగానికి పునాది వేసినది స్వర్గీయ ఎన్టీఆర్ అని తన బాటలోనే పయనించిన స్వర్గీయ వైయస్సార్ కూడా సంక్షేమ రంగానికి పెద్దపేట వేశారని వారి ఆలోచనలకు అనుగుణంగా కేసిఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసి తెలంగాణను దేశానికే దిక్సూచిగా మలిచారని అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తూ పరిపాలన కొనసాగిస్తున్న కెసిఆర్ గారికి మాకు మీ నిండు దీవెనలు ఉండాలని తెలియజేశారు. నియోజకవర్గం మీద అసత్య ప్రచారాలు చేస్తూ విష బీజాలు నాటాలని చూస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేస్తూ మనం చేసిన అభివృద్ధిని మంత్రంగా జనాల్లోకి విస్తృతంగా తీసుకోపోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. తదనంతరం దివ్యాంగులతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ హోదాలలో వున్న బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీయం, వీవీ ఫ్యాట్ నమూనా ద్వారా అవగాహన

**చింతకాని, కెరటం న్యూస్:** చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ తిమినేనిపాలెంలో ఓటు వేసే విధానంపై ఈవీయం ద్వార ఓటు వేయడం, వీవీ ఫ్యాట్‌లో సరిచుకోడం వంటి అంశాలపై గ్రామస్తులకు నూతనంగా ఓటర్ నమోదు చేసుకున్న వారికి ఆర్ఐ – 1 సత్యవతి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆర్ఐ సత్యవతి గారు మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఒక వజ్ర ఆయుధమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.. ఈనెల 26, 27 తేదీల్లో ఓటర్ నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా గ్రామ పెద్దలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నాగలక్ష్మి ,జానీ తదితరులు పాల్గొన్నారు.

## బోన్ క్యాన్సర్ బాధితునికి అండగా పల్లా కిరణ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లాకు చెందిన బట్ట పోతుల శ్రీకాంత్ ఫ్రాన్సిస్ వయసు 32 సంవత్సరాలు దినసరి కూలి చేసుకుం టూ తన భార్య రాణి మరియు నలుగురు చిన్నపిల్లలు (ఇద్దరు కుమా రులు, ఇద్దరు కుమార్తెలను) పోషించుకుంటూ ఉన్న సమయం లోలి ఎము కలు క్యాన్సర్ రావడంతో కుటుంబాన్ని పోషించలేని ఆర్థిక పరిస్థితిని తెలు సుకుని మానవత దృక్పథంతో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్ మందుల నిమిత్తము ఆర్థిక సహాయాన్ని బియ్యంతో పా టు నూనె, పప్పు మరికొన్ని నిత్యావసర సరుకులు వారి నలుగురు చిన్న పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు వంటివి అందించారు. చిలకబత్తిని కనకయ్య, గుమ్మడి కనకరాజు, జంగం లక్ష్మి నారాయణ, అవుట మధు, గంటెల దాస్, అవుట వేంకటేశ్వర్లు, గంజికుంట్ల వెంకటేష్, బట్టపోతుల ప్రవీణ్ పాల్గొన్నారు.





### ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసిన

## ఓయూ విద్యార్థినేత లోకేష్ యాదవ్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం కల్పించాలని కోరారు. ఉదయపూర్ డిక్లరేషన్ను అమలుపరచి కాంగ్రెస్ హై కమాండ్ సూచించిన బీసీలకు పార్టీ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో 50శాతం సీట్ల కేటాయింపు అంశాన్ని పరిగణలోకి తీసుకొని, ఇటీవల కాలంలో ప్రతి పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించాలి అనే అంశాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ హై కమాండ్ ఆలోచనను అమలుపరుస్తూ ఖమ్మం అసెంబ్లీ స్థానం లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. ఖమ్మం అసెంబ్లీ స్థానం మొత్తం ఓట్లు 3,54,900 ఈ ఓట్లలో బీసీ ల ఓట్లు 210000 ఇందులో యాదవ ఓట్లు 60000 ఖమ్మం జిల్లాలో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలు జనరల్ స్థానాల్లో ఉన్నాయి కచ్చితంగా బీసీలకి ఒక స్థానం కేటాయించాలని కోరుతూ. ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ, రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ కో ఆర్డినేటర్, పిసిసి మెంబర్, తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ తనకు కేటాయించిన అన్ని పదవులకు శక్తివంచన లేకుండా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని సేవ చేశానని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించి ఎన్నో కేసులను అనుభవించి పలు దపాలుగా జైలుకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించినట్టు తెలియజేశారు. తన గడిచినజీవితకాలంలో వేరే పార్టీ జెండా మోయని వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణంగా ప్రేమించే వ్యక్తిగా ఖమ్మం అసెంబ్లీ స్థానం లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి కేటాయించాలని కోరారు.



## పాలేరులో పోటీ చేస్తా అవకాశమివ్వండి

### గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్న సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు ఎంతో సెవ చేశాను.. రాబోవు రోజుల్లోనూ న్యాయపరమైన విషయాలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తా.. పాలేరు శాసనసభ స్థానానికి పోటీచేసే అవకాశం కల్పించండి అంటూ సీనియర్ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.

ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ భవన్ హైదరాబాదులో సీనియర్ న్యాయవాది, మాజీ ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా, విద్యార్థి ఉద్యమం నుండి కాంగ్రెస్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేసి, అనేకసార్లు కీలకమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై నమోదు చేసిన అనేక అక్రమ కేసులలో ఉచితంగా న్యాయ సహాయం అందిస్తూ పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం మేడిదపల్లి గ్రామంలో జన్మించిన ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తన సేవలను గుర్తించి పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అత్యధిక మెజార్టీతో గెలిచి పార్టీకి, ప్రభుత్వానికి,పేద ప్రజలకు సేవ చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.